# స్నేహబంధం

IV సృజనాత్మకత / ప్రశంస:

1. జంతువులను, పక్షులను పాత్రలుగా ఉపయోగించి సొంతంగా ఒక కథ రాయండి.

జ. చిలుక, పిచ్చుక, ఎలుక, జింక కలిసి ఉండేవి. ఒక నాడు జింక వలలో పడింది. చిలుక, పిచ్చుక చూశాయి. తమ మిత్రుడు వలలో చిక్కుకున్నందుకు చాలా బాధ పడ్డాయి. దాని వద్దకు వెళ్లి ధైర్యం చెప్పాయి. అవి ఎలుకను తీసుకొని వచ్చాయి. ఎలుక వలను కొరుకుదామని అనుకొంటుండగా అక్కడికి ఒక పిల్లి వచ్చింది. దాన్ని చూసి చిలుక,పిచ్చుక చెట్టు కొమ్మపైకి పారిపోయాయి ఎలుక ఒక కన్నంలోకి దూరింది. ఇంతలో ఒక కుక్క అటువైపుగా పరిగెత్తుకొస్తున్నది తనకోసమే వస్తున్నది అనుకొని పిల్లి పారిపోయింది. వెంటనే ఎలుక వచ్చి వలను కొరికి జింకను రక్షించింది..

Brainbox learneasy

2. కథలో జింక మానవభాషలో మాట్లాడింది కదా! ఇట్లాగే అడవిలోని జంతువులు మనవలెనే మాట్లాడితే మన గురించి అవి ఏం మాట్లాడుకుంటాయో ఊహించి రాయండి.

జ. అడవిలోని జంతువులు మన వలనే మాట్లాడితే మన గురించి అవి ఇలా మాట్లాడుకుంటాయి.

మానవులు స్వర్గంలో అమర్చుకున్న నగరంలో వివిధ వసతులు , అవసరాలకు తగిన విధంగా నిర్మించుకున్నారు. అడవులను సైతం ఆక్రమించుకొని ఇళ్లను కట్టుకొని జీవిస్తున్నారు. అడవిలోని జంతువుల గురించి పట్టించుకోరు కొన్ని జంతువులను ప్రేమగా చూస్తారు, మరికొన్ని జంతువులను ద్వేషిస్తారు. మానవులకు స్వార్థం ఎక్కువ వారి స్వార్థం కోసం
మనల్ని అంటే జంతులను కూడా చంపడానికి వెనుకాడరు. అని అడవి జంతువులు మాట్లాడుకుంటాయి.

Brainbox
learn easy